

5

## జగదీశ్వర్ రెడ్డి... నోరు అదుపులో పెట్టుకో

-ప్రజలను మభ్యపెట్టేందుకు అసత్య ప్రచారం-కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి,గట్ల

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 15-7-2025
పేజీలు : 6

### జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్‌లో కాలం చెల్లిన

# మందులు పంపిణీ

- ఫిర్యాదు చేసిన హరీష్ దంపతులు-పూర్తిస్థాయిలో విచారణ చేపడుతాం
- ఆరోపణ నిజమైతే బాధ్యులపై చర్యలు తప్పవు- సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి





జమ్మికుంట, జూలై14( ప్రజాజ్యోతి ):

జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ లో కాలం చెల్లిన మందులు పంపిణీ చేసినట్లు జమ్మికుంట కి చెందిన తాళ్లపల్లి కావ్య - హరీష్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ వృత్తి రీత్యా హైదరాబాద్ లో జీవనం సాగిస్తున్నానని, తన భార్య కావ్య 6నెలల గర్భవతి కాగా వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్ లో మొదటిసారి జూన్ 30న గైనకాలజిస్ట్ డాక్టర్ చూపించగా వైద్య పరీక్షలు చేసి మందులు రాసి ఇచ్చారని తెలిపారు. రెండవ సారి జూలై10న మళ్ళీ వైద్యం పరీక్షలు చేసి మందులు రాసి ఇవ్వడంతో ఆసుపత్రిలోని ఫార్మసీ నుండి తీసుకోని మందులు వాడుతుండగా జూలై10నుండి ప్రతిరోజు కడుపులో నొప్పితో బాధపడుతూ ముఖం పై కంతులు వస్తున్నాయని తన భార్య ఫోన్ ద్వారా తెలిపిందని అన్నారు. విషయం తెలుసుకొని స్వగ్రామం జమ్మికుంటకు రాగా శనివారం రాత్రి బాగా కంతులయ్యాయని ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చామని అప్పటికి ఆదివారం గైనకాలజిస్ట్ అందుబాటులో లేరని అన్నారు. దీంతో హాస్పిటల్స్ సిబ్బందితో వాగ్వివాదం జరిగింది. కాలం చెల్లిన మందులపై హాస్పటల్ సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో తను అందుబాటులో లేనని సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జరిగిన విషయాన్ని బాధితుని ద్వారా తెలియపరిచారు.

మిగతా 2లో...



### గ్రామాలలో ప్రభుత్వ పాలన

# సజావుగా జరగాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- జూలై చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు మండలంలో మొక్కలు నాటాలి
- ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండేలా చర్యలు
- గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో నమోదు చేయాలి
- గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్లకు బీమా కల్పించాలి

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జూలై 14:

గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించారు.

మిగతా 3లో...



### మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన వారిపై

# కఠిన చర్యలు

- హుజురాబాద్ టౌన్ సిఐ టి కరుణాకర్

మిగతా 6లో...

# జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ లో కాలం చెల్లిన మందులు పంపిణీ

**- ఫిర్యాదు చేసిన హరీష్ దంపతులు-పూర్తిస్థాయిలో విచారణ చేపడుతాం**

**- ఆరోపణ నిజమైతే బాధ్యులపై చర్యలు తప్పవు- సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి**



**జమ్మికుంట, జూలై14( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ లో కాలం చెల్లిన మందులు పంపిణీ చేసినట్లు జమ్మికుంట కి చెందిన తాళ్లపల్లి కావ్య - హరీష్ ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ వృత్తి రీత్యా హైదరాబాద్ లో జీవనం సాగిస్తున్నానని, తన భార్య కావ్య 6నెలల గర్భవతి కాగా వైద్యం కోసం ప్రభుత్వ హాస్పిటల్ లో మొదటిసారి జూన్ 30న గైనకాలజిస్ట్ డాక్టర్ చూపించగా వైద్య పరీక్షలు చేసి మందులు రాసి ఇచ్చారని తెలిపారు. రెండవ సారి జూలై10న మళ్ళీ వైద్యం పరీక్షలు చేసి మందులు రాసి ఇవ్వడంతో ఆసుపత్రిలోని ఫార్మసీ నుండి తీసుకోని మందులు వాడుతుండగా జూలై10నుండి ప్రతిరోజు కడుపులో నొప్పితో బాధపడుతూ ముఖం పై కంతులు వస్తున్నాయని తన భార్య ఫోన్ ద్వారా తెలిపిందని అన్నారు. విషయం తెలుసుకొని స్వగ్రామం జమ్మికుంటకు రాగా శనివారం రాత్రి బాగా కంతులయ్యాయని ఉదయం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చామని అప్పటికి ఆదివారం



గైనకాలజిస్ట్ అందుబాటులో లేరని అన్నారు. దీంతో హాస్పిటల్స్ సిబ్బందితో వాగ్వివాదం జరిగింది. కాలం చెల్లిన మందులపై హాస్పటల్ సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో తను అందుబాటులో లేనని సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జరిగిన విషయాన్ని బాధితుని ద్వారా తెలియపరిచారు.

**ఆరోపణ నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం**

ప్రభుత్వ హాస్పటల్ సూపరిండెంట్ శ్రీకాంత్ రెడ్డి వచ్చినా ఫిర్యాదు పై స్పందించారు. సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆరోపించిన హరీష్ ఎదుటనే పంపిణీ చేసిన మందులను పరిశీలించారు. ఫార్మసిస్ట్ లుగా విధులు నిర్వహిస్తున్న రవి, దేవరాజ్ లను రిజిస్ట్రార్ తెమ్మని మందులకు సంబంధించిన బ్యాచ్ నెంబర్ పరిశీలించారు.. ఆరోపించిన వ్యక్తి తీసుకువచ్చిన మందులు సీరియల్ బ్యాచ్ నెంబర్ హాస్పటల్ ఫార్మసీ రిజిస్ట్రార్ లో ఇవ్వలేదని బహిర్గతం చేశారు. అయినప్పటికీ హాస్పిటల్ సిబ్బంది తప్పిదం వల్ల కాలం చెల్లిన మందులు పంపిణీ అయితే పూర్తిస్థాయిలో తాగిన ఆధారాలు సేకరించి పై అధికారులకు నివేదికను పంపించి ఎవరైతే ఫార్మసిస్ట్ మందులను పేషెంట్ కి అందించారో వారిపై శాఖపరమైన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తానని బాధితునికి హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పొరపాట్లు జరగకుండా హాస్పటల్ సిబ్బందికి అన్ని విషయాలలో మరోసారి శిక్షణ ఇచ్చి విధులు నిర్వర్తించే విధంగా చూస్తానని తెలిపారు.



# మండల ప్రభుత్వ కార్యాలయాలను ఒకే దగ్గర ఏర్పాటు చేయండి

**ప్రజావాణిలో కలెక్టర్ కి బిజెపి కొత్తపల్లి మండల శాఖ వినతి**



**కరీంనగర్ బ్యూరో,జూలై 11, (ప్రజాజ్యోతి) :** కొత్తపల్లి మండలంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల ను ఒకటే చోట ఏర్పాటు చేయాలని కోరుతూ మండల అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. కొత్తపల్లి మండలంలో ప్రధానమైన తాహసిల్దార్, మండల పరిషత్ , మండలఅగ్రికల్చర్ ఆఫీసర్, మండల విద్యాధికారి, కార్యాలయాలు ఒక్క దగ్గర కాకుండా వేరు వేరు ప్రాంతాలలో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. కొన్ని మండలంలోని వేరువేరు ప్రాంతాల్లో ఉంటే మరికొన్ని కరీంనగర్ పట్టణంలో ఉన్నాయని పేర్కొన్నారు. తాసిల్దార్ కార్యాలయం పద్మ నగర్ లో, అగ్రికల్చర్ ఆఫీసర్ కార్యాలయం కారా?నా గడ్డలో, అలాగే మండల పరిషత్ కార్యాలయం సప్తగిరి కాలనీలో ఉండడం వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని , కొందరు కార్యాలయాల చిరునామాల విషయంలో కన్ఫ్యూజ్ అవుతున్నారని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, మండల ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఏదో ఒకచోట ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉంచాలని భారతీయ జనతా పార్టీ కొత్తపల్లి మండల నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే కరీంనగర్ పట్టణానికి కుత వేటు దూరంలో ఉండే మండల గ్రామాల యొక్క సబ్ రిజిస్టర్ ఆఫీసు గంగాధరలో ఉండడం కూడా సమస్యగా ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. జిల్లా కేంద్రానికి దగ్గర ఉన్న తమ మండల ప్రజలను , రిజిస్ట్రేషన్ కోసం 20 కిలోమీటర్ల దూరంలో ఉండే గంగాధరకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని , దీన్ని కూడా మార్పు చేసి కరీంనగర్ సబ్ రిజిస్టర్ పరిధిలోకి కొత్తపల్లి మండలంలోని గ్రామాలను కూడా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంట తిరుపతి, నాయకులు జవ్వాజి రమేష్, కడార్ల రతన్ కుమార్ ,కోమటిరెడ్డి అంజన్ కుమార్ ,వేముల అనిల్ కుమార్ ,బోనాల నరేష్ ,పొర్తి అనిల్, కడారి శ్రీనివాస్, బైరెడ్డి వంశీ, ఇల్లెందుల ఆనంద్, మెరుగు మల్లేశం, ఆరె నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి తదితరులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**ప్రభుత్వంతో కలిసి యువకులు పనిచేయాలి**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కొడిమ్యాల,జూలై 14,(ప్రజాజ్యోతి):** చదువుకున్న యువతప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి రాజకీయాల్లోకి రావాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో దివ్యాంగుల ఆర్థిక పునరావాసం పథకం కింద ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను ఇద్దరికి అందజేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయలతో రుణమాఫీని చేసి రికార్డు సాధించామని,గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం ఒకటిన్నర సంవత్సర కాలంలో చేసి చూపించామని అన్నారు.మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు.గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని,60 వేల ఉద్యోగాలను ఇప్పటివరకు భర్తీ చేశామని పేర్కొన్నారు.బహుజనుల అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి సారధ్యంలో ఎస్సీ రిజర్వేషన్లు,బీసీ రిజర్వేషన్లు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని వారి అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో బలం ఉందని ధన బలంతో కోడిగుడ్డు మీద ఈకలు పీకడం సమంజసం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చదువుకున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తే వారిని ప్రోత్సహించే బాధ్యత తీసుకుంటానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధి చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,చొప్పదండి ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్,నాయకులు నారాయణ గౌడ్,ముత్యం శంకర్,అజయ్ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,యం మల్లేశం,కే మల్లేశం,వినోద్ రెడ్డి,రాజేందర్,రాజేష్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల ,జూలై 14 , ప్రజా జ్యోతి:** దివ్యాంగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం మీడియా సమావేశంలో అన్నారు. కొడిమ్యాల గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అట్ల రాము అనే దివ్యంగుడికి ఆర్థిక పునరావాసం పథకం కింద 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుడు అట్ల రాము ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏడి నరేష్, మల్యాల సూపర్వైజర్ పవిత్ర, మ్యక లక్ష్మణ్ ,దొంగ ఆనందరెడ్డి, బండి రవి గౌడ్ ,మర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పర్యటన

**కొనరావుపేట:జూలై.14(ప్రజాజ్యోతి)**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 15 న సిరిసిల్ల జిల్లా లోని కాలేజ్ గ్రౌండ్లో మోదీ కనుక పురస్కరించుకొని పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి వస్తున్నారని జిల్లాలోని బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనరావుపేట బిజెపి మండల అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ తెలిపారు.



## 42 శాతం బీ సి రిజర్వేషన్ అమలు చారిత్రాత్మక నిర్ణయం

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్



**సుల్తానాబాద్, జులై14(ప్రజా జ్యోతి):** కనీ విని ఎరుగని రీతిలో ఎప్పుడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ రిజర్వేషన్లలో బీసీలకు 42 శాతం కేటాయించడాన్ని సమర్థిస్తూ సహచర మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆమోదించడం దేశ చరిత్రలోనే గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని ఎస్సీ సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగిన, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. 10 సంవత్సరాల కాలంలో గుర్తుకురాని బిసి రిజర్వేషన్ల పెంపుపై ఎమ్మెల్సీ కవిత సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. తన తండ్రి కెసిఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా, బీసీలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు, 10 సంవత్సరాల బి ఆర్ఎస్ పాలనలో దళితులకు, బీసీలకు ఎలాంటి ప్రాధాన్యత లేదని, కేవలం అగ్రవర్ణాలను అందలం ఎక్కించి మంత్రివర్గంలో రెడ్డి రావులకే ప్రాధాన్యత నిచ్చారని, కార్పొరేషన్ పదవులలో వారికే పెద్దపీట వేశారని విమర్శించారు. క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్న కవిత నిర్దేశించి మాట్లాడిన మాటల్లో ఎలాంటి వేరే ఉద్దేశం లేదని, తన యొక్క పత్రిక భాషలో మాట్లాడితే తీన్మార్ మల్లన్న కార్యాలయం పై కవిత దాడి చేయించడం సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకునే విధంగా ఉందని, అంత అహంకారం పనికి రాదని, కవిత ఆస్తుల కోసం తన కుటుంబ పార్టీని కాదని జాగృతి పేరుతో వేరే దుకాణం పెట్టిందని న్యాతరి శ్యాంసుందర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కవిత తీన్మార్ మల్లన్నకు క్షమాపణలు చెప్పాలని శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరం న్నర కాలంలోనే ప్రజా ప్రభుత్వంగా, అట్టడుగు వర్గాల పార్టీగా గుర్తింపు తీసుకువచ్చి న ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీలకు పెద్ద పీట వేసి తన యొక్క ఉదార స్వభావాన్ని చాటుకున్నారని కొనియాడారు. దేశ చరిత్రలోనే ఎక్కడ ఎప్పుడు లేని విధంగా గత కొంతకాలంగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల డిమాండ్ ఏదైతే ఉందో బీసీలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్ పెంచాలని కులగనన చేయాలన్న డిమాండ్ను సీఎం రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏనాడు వ్యతిరేకించలేదని, ప్రజా పాలన ప్రభుత్వంలో సామాజిక వర్గానికి పెద్దపీట వేసి నామినేటెడ్ పదవులలో ఎంతోమంది ఎస్సీ మేధావులకు చోటు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని, మహత్తరమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మాటకు కట్టబడి ఆమోదించడం దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందని న్యాతరి శ్యాంసుందర్ పేర్కొన్నారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల పెంపుతో బీసీలలో రాజకీయ చైతన్యం పెరిగిందని, తద్వారా రాజకీయ రంగంలో బిసి కోట ఎంపీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎంపిటిసి మున్సిపల్ సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు గణనీయమైన సీట్లు పెరుగుతాయని న్యాతరి శ్యాంసుందర్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. బీసీలలోని అన్ని సామాజిక వర్గాలు కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి వర్గానికి కృతజ్ఞులై ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అతి తొందరలోనే 42 శాతం బీసీ రిజర్వేషన్ పెంపుదల అమలవుతుందని పేర్కొన్నారు.

## టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం



**కొనరావుపేట:జూలై.14(ప్రజా జ్యోతి):** పల్లిమక్త గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించచరు ఇందులో టీబీ లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు తెమడ రావడం రక్తం రావడం రాత్రి వేళలో జ్వరం రావడం వలన బరువు తగ్గడం అలాగే 60 సంవత్సరాల పైబడిన వారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు టీబి అనుమానిత వ్యక్తులకు టీబి పై అవగాహన నిర్వహించారు నిర్ధారణ అయిన ఆరు నెలలుగా ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే ప్రభుత్వం టీబి వ్యాధిగ్రస్తులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆరు నెలల పోషకాహార నిమిత్తం వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని డా : చిరంజీవి తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మెర్సీ రషీద్ టీబి సూపర్వైజర్ జెత్యా ఏఎన్ఎంలు కవిత సునంద ఆశా కార్యకర్తలు కనక లక్ష్మీ పద్మ హేమలత పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**జూలై చివరి నాటికి నిర్దేశించిన లక్ష్యం మేరకు మండలంలో మొక్కలు నాటాలి**

**ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండేలా చర్యలు**

**గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో నమోదు చేయాలి**

**గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్లకు బీమా కల్పించాలి**

**ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), జూలై 14:**
గ్రామాలలో ప్రభుత్వ పాలన సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు .సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, తదితర అంశాల పై మండల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రతి మండలంలో వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పనుల కింద గుంతల తవ్వకం పనులు చేపట్టాలని, ఉపాధి హామీ పనుల క్రింద కనీస సరాసరి వేతనం 307 రూపాయలు ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ క్రింద తప్పనిసరిగా ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని , మన నర్సరీలో లభించని పక్షంలో బయట నుంచి తెప్పించాలని అన్నారు. నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. జూలై చివరి నాటికి మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ క్రింద మంజూరైన పనులు గ్రౌండ్ చేసి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి మండలంలో కనీసం 20 ఎకరాలను ఎంపిక చేసి కమ్యూనిటీ ప్లాంటేషన్ చేపట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 5 చోట్ల సామాజిక ఇక్కడ గుంతల తవ్వకం చేపట్టాలని, వారం రోజులలో ఈ పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు .ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన తో లింక్ చేస్తుందని, దీనికి సంబంధించిన యాప్ లో సర్వే పనులు మరో 70 గ్రామాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ గ్రామాలలో గ్రౌండింగ్ చేసిన ఇందిరమ్మ ఇండ్లను సెంట్రల్ యాప్ లో పంచాయతీ కార్యదర్శులు నమోదు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమల వ్యాప్తి జర్గకుండా పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని అన్నారు.మండలంలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ లో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిశీలించాలని అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా అమలు చేయాలని, ప్రజలకు పూర్తి స్థాయిలో సీజనల్ వ్యాధులను నియంత్రణ పై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లకు మనమే ప్రిమియం చెల్లించి పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జేజేవై క్రింద బీమా తీసుకోవాలని, ఉపాధి హామీ కూలీలకు కూడా బీమా ఉండేలా చూడాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల క్షేత్రస్థాయిలో ఎక్కడా అవినీతికి ఆస్కారం ఉండకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, పీడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపిడిఓలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన గళానికి ప్రతిధ్వని 'బహుజనగణమన'

### - అంబేద్కర్పూలే విగ్రహాల వద్ద పుస్తకావిష్కరణ



**రామగిరి, జూలై 14 (ప్రజాజ్యోతి) :**
బహుజన గళానికి ప్రతిధ్వని 'బహుజనగణమన' అని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ అన్నారు.మండలంలోని సెంటినరీ కాలనీ అంబేద్కర్%-%పూలే చౌక్ వద్ద´చయిత జూలూరిగౌరీశంకర్రచించిన 'బహుజనగణమన' పుస్తకాన్ని సోమవారం ఆయన ఆవిష్కరించారు. బడుగు,బలహీనవర్గాల బాధలు, బహుజనులకు రాజకీయ అధికారం అవసరమన్న సందేశాన్ని కవితా సంపుటిగా ఈ పుస్తకం ద్వారా వెలిబుచ్చారన్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు మేధరవేన కుమార్ యాదవ్, బహుజన నాయకులు కాపురవేన భాస్కర్, ఆసం తిరుపతి, బుర్ర శంకర్, మేడగొని రాజన్న, ధర్మల రాజసంపత్, గుండం రవి, మంథని సమ్మయ్య, సల్పాల సదానందం, కాట అనిల్, బీసగోని శ్రావణ్, గుమ్మడి ప్రసాద్, వేగోలపు అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ లో సత్తా చాటిన వాగ్దేవి విద్యార్థులు



**మల్యాల ,జులై 14, ప్రజా జ్యోతి:**
జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ లో మల్యాల మండలానికి చెందిన శ్రీవాగ్దేవి విద్యార్థులు ఘన విజయం సాధించారని స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్ తెలిపారు. ఈనెల మూడు రోజులపాటు జరిగిన జాతీయస్థాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా లో జరిగిన సౌత్ జోన్ టెన్నిస్ క్రికెట్ అండర్ 14 మరియు అండర్ 17 లో పాల్గొన్న తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ తమిళనాడు, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు టోర్నమెంట్ లో పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ అండర్ 14 ఆంధ్ర ప్రదేశ్ పైన, అండర్ 17 తమిళనాడు పైన మల్యాల మండలం శ్రీ వాగ్దేవి హై స్కూల్ కు చెందిన విద్యార్థులు విగ్నేష్, జేమ్స్ ,ఆర్యన్ ,గౌతమ్, మాధవ్, అజయ్ లు ఘనవిజయం సాధించారు. దీనికి కోచ్ గా వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయుడు అక్షయ్ కుమార్ ని క్రీడలో తమ నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను శ్రీ వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ,విద్యార్థులు అభినందించారు.

## జిల్లా స్థాయి కామిక్ రచనల పోటీలు



**జగిత్యాల టౌన్,జూలై 14, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా కేంద్రం లోని టీచర్స్ భవన్ (డిసిఇబి) లో జిల్లా లోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రోజున సే నో బిఫోర్ ఇట్స్ టూ లేట్. అంశం పై కామిక్ రచనల పోటీలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ రోజుల్లో జరుగుతున్న సైబర్ మోసాలు,డ్రగ్స్ అబ్యూస్,ఆన్లైన్ గేమ్ మోసాల పట్ల అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కామిక్ రచనల పోటీలు తెలంగాణ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించారని జిల్లా విద్యాధికారి రాము వివరించారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం పొందిన సారంగాపూర్ మండలం జడ్పిహెచ్ఎస్ రంగపేటకు చెందిన భవితకు ద్వితీయ స్థానం పొందిన గొల్లపల్లి మండలం జడ్పిహెచ్ఎస్ రాఘవపేటకు చెందిన ధనలక్ష్మికి మూడవ స్థానం పొందిన జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ధర్మపురి కి చెందిన హర్షవర్ధన్ లకు జిల్లా విద్యాధికారి రాము బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి కొక్కుల రాజేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితపై మల్లన్న వ్యాఖ్యలు అనుచితం

**చొప్పదండి, జూలై 14(ప్రజా జ్యోతి):**
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై చేసిన అనుచిత, అసభ్యకరవ్యాఖ్యలనుచొప్పదండిమాజీఎమ్మెల్యేసుంకేరవిశంకర్సోమవారం తీవ్రంగాఖండించారు. మహిళల గౌరవాన్ని కాపాడటం మన సంస్కృతి. వ్యక్తిగత దూషణలు, మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు రాజకీయాల్లో చోటు లేదు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు మాట్లాడే భాష మహిళలను కించపరిచేలా ఉండడం తగదు. ఆడబిడ్డల గురించి మాట్లాడేటప్పుడు సోయితో మాట్లాడితే మంచిది. తీన్మార్ మల్లన్న వెంటనే ఎమ్మెల్సీ కవిత కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని రవి శంకర్ అన్నారు.

# బాగా చదువుకుని మనం లోకజ్ఞానం మరిచామా

**-బి. మల్లికార్జున్ దీక్షిత్ఫ్యామిలీ కౌన్సిలర్,కౌన్సెలింగ్ సైకాలజిస్ట్**



**జగిత్యాల, జులై14,ప్రజాజ్యోతి:**
నిజమే తల్లితండ్రులు కష్ట పడి పనిచేసి వాళ్ల కష్టార్జితాన్ని పిల్లల చదువులకు ధనం గ పెట్టి ఉన్నత చదువులు చదివించి ప్రయోజకుల్ని చేస్తే ఆ పిల్లలు దేశవిదేశాల్లో మంచి ఉద్యోగాలు సంపాదించి లక్షలు కోట్ల రుపాయలు సంపాదిస్తున్నారు దాంతో అందరూ విలాసవంతమైన జీవితం అనుభవిస్తున్నారు చాలాఅభినందవలసిన విషయం కాని పిల్లల పెళ్లి విషయం వచ్చేసరికి శతకోటి అనుమానాలు అనంతకోటి సందేహాలుఇవన్నీ ఒక కొలిక్కి వచ్చేసరికి పిల్లలకు వయసు మీరిపోవడం ఛాయస్ తగ్గిపోవడం పెళ్లి అయితే అవడం లేకపోతే అలా బ్రహ్మచారిగా/బ్రహ్మచారిణి గా ఉండిపోవడం జరుగుతోంది పెళ్లికాని ప్రసాదులు లేక ప్రసాదమ్మల సంఖ్య విపరీతంగా పెరుగుతోందిదేశ జనాభా ముఖ్యంగా హిందూ జనాభా సంఖ్య బాగా తగ్గిపోతుందిపెళ్లి చేసుకోవడం అనేది జీవితంలో ఒక భాగంమీరు మరచిపోకండి జాగ్రత్తగా గమనించండిమీరు ఈ రోజు ఇలా జీవిస్తున్నారంటే మీ తల్లితండ్రులు పెళ్ళిచేసుకుని మిమ్మల్ని కనడం వలనేప్రకృతి అంతా సృష్టి మయం ఒక జీవి సృష్టించబడాలంటే ఆడా మగ మధ్య సంగమం అత్యవసరంమనం మనుషులం తెలివైన వాళ్ళం కాబట్టి కొన్ని కట్టుబాట్లు ఏర్పర్చుకుని ఆదర్శవంతమైన జీవితం గడుపుతున్నాం పిల్లలను కనడానికి వివాహ వ్యవస్థ ఏర్పడిందిమన హిందూ మత కట్టుబాట్లకు ఆకర్షితులై విదేశీయులు కూడా మన వైపు వివాహ వ్యవస్థను ఫాలో అవుతున్నారువివాహం తరువాత భార్యాభర్తల మధ్య చిన్న చిన్న అభిప్రాయభేదాలు రావచ్చు అది సహజం కూడాఎందుకంటే వారిరువురు ఆత్మాభిమానం స్వతంత్రభావాలు ఉన్న వ్యక్తులు కాబట్టిఅయినా తాళి అనండి లేదా మంగళసూత్రం ఏదైనా వారిరువురి బంధాన్ని వారి జీవితాంతం ఒకటిగా కలసి బ్రతికేటట్టు ఉంచుతుంది .ఇది ఏదో కొత్తగా వచ్చిన లేదా ఏర్పర్చుకున్న బంధం కాదుతరతరాలుగా వస్తున్న వర్ధిల్లుతున్న వ్యవస్థదేశం లో 140 కోట్లకి జనాభా చేరుకుందంటే ముఖ్య కారణం పటిష్టమైన వివాహ వ్యవస్థేలి బ్రతకడానికి ధనం అవసరమే కానీ ధనమే జీవితం కాదులి ప్రేమ ఆప్యాయత అనురాగం అనుబంధం లేని జీవితం కూడా ఒక జీవితమేనా?తల్లితండ్రులు వారి ప్రేమకు ప్రతిరూపంగా పిల్లల్నికని నిస్వార్ధంగా ప్రేమగా పెంచుతారుఅందుకోసం తమ జీవితాలనే త్యాగం చేసిన భార్యాభర్తలున్నారు వివాహ వ్యవస్థ కేవలం మానవుల్లోనే కాదు దేవుళ్లలో కూడా వుందిమీరు పూజించే

**శ్రీ సీతారాములు**
**శ్రీ శివపార్వతులు**
**శ్రీ లక్ష్మి నారాయణులు**

ఆ సృష్టి కర్త శ్రీ బ్రహ్మ సరస్వతి దేవి అందరూ వివాహితులేచెప్పాలంటే పెదవాళ్లు కూడా ఈ వివాహ విషయంలో మనకంటే ఎన్నో రెట్లు గొప్పవాళ్ళు తెలివైనవాళు ,ఎందుకంటే వాళ్లు మనలాగ ముప్పయ్ ఏళ్ళు నలభయ్ దాటినా వివాహం చేసుకోకుండా ఉండరు కాబట్టి చక్కగా ఇరవైరెండు సంవత్సరాలవయసుకే వివాహం చేసుకుంటారుకాబట్టి ఇప్పటికైనా కళ్లు తెరచి డబ్బు జబ్బు వదిలించుకుని వస్తవ పరిస్థితులు ఆకళింపుచేసుకుని వివాహం చేసుకునిఆ దాంపత్య జీవితాన్ని సంతోషంగా అనుభవిస్తూ పిల్లల్ని కనివారితో మీ జీవితాలను వికసింపచేసుకుంటూ దేశానికి భావి భారత పౌరులను అందించిదేశ జనాభా పెరుగుదలలో మీ వంతు సహకారం అందించండియువత మంచి మనసుతో వివాహం చేసుకుని దేశాభివృద్ధిలో పాలు పంచుకొండిబి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ %c% కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ సైకాలజిస్ట్ సెల్ 91333 20425

# ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతులు కల్పించాలి

**పెండింగ్ డిఎ లను విడుదల చేసి,పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి టి పి టి యఫ్ డిమాండ్**




**బీర్ పూర్, జూలై 14, (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యత నమోదు లో భాగంగా సోమవారం బీర్ పూర్ మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది అని జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల గోవర్ధన్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరగడం మంచి పరిణామం అని దానికి తగ్గట్టుగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని, అవసరమైన చోట విద్యార్థులు ఉపాధ్యాయ నిష్పత్తి కి అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేస్తూ, పిఆర్సిని వెంటనే ప్రకటించాలని రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకు,తరగతికి ఉపాధ్యాయుని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎడ్ల గోవర్ధన్ డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు పి.ఎస్.హెచ్.ఎం. పోస్టులను మంజూరు చేసి, బీఈడీతో పాటు బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని సిపిఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు. 010 ద్వారా వేతనాలు చెల్లించాలి. కేజీబీవీ మరియు యూఆర్ఎస్ ఉపాధ్యాయులు మరియు సిబ్బందికి కనీసం మూలవేతనం చెల్లించాలని,మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27 నెలవులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను అందరిని రెగ్యులర్ చేసి అందరికీ మినిమం టైం స్కేల్స్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాల లను స్వాధీనం చేసుకొని జీరో వన్ జీరో ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవోలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు పెండింగ్ లో ఉన్న స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, మండల బాధ్యులు గొడుగు మధుసూదన్, కడారి ప్రకాష్, ఆర్మూర్ భీమరాజం, మెరుగు విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ ను సందర్శించిన పెద్దపల్లి ఎంపీ

**గోదావరిఖని , జూలై 14(ప్రజా జ్యోతి) :**పెద్దపల్లి పార్లమెంటు ఎంపీ గడ్డం వంశీ సోమవారం ఆర్ ఎఫ్ సి ఎల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్రప్రభుత్వం తెలంగాణ రైతాంగంపై వివక్షను విడనాడాలనీ,ఆర్ ఎఫ్ సి ఎల్ లో ఉత్పత్తి అవుతున్న యూరియాలో 60 శాతం వాటా తెలంగాణ రైతాంగానికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు.కేంద్రం తెలంగాణ రైతులకు సకాలంలో యూరియా అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు.ఇటీవల ప్రొడక్షన్ కూడా తగ్గిందని కేంద్రం ప్రకటించిందని,ఈ విషయంలో కేంద్రమంత్రి వర్గంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడినట్లు గుర్తు చేశారు.ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక మాదిరిగా,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మరో విధంగా వ్యవహరిస్తూ వస్తుందని విమర్శించారు.ఆర్ ఎఫ్ సి ఎల్ లో ఉత్పత్తి అవుతున్న యూరియాలో తెలంగాణ ప్రాంత రైతులకు 30 శాతం వాటాను మాత్రమే ఇందుకు నిదర్శనం అన్నారు.తెలంగాణ రైతాంగానికి రావాల్సిన 60 శాతం వాటాను ఇవ్వాలని డిమాండ్ చేశారు.అవసరమైతే పార్లమెంట్ లో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.మల్లికార్జున్,కామ విజయ్,పాకాల గోవర్ధన్,గుమ్మడి కుమారస్వామి,తిరుపతి ఉన్నారు.



## జూలై 17న జాబ్ మేళా నిర్వహణ

**......జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై-14:** జల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్ట్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 17న గురువారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సుశ్రిత ఇన్ఫ్రా ప్రాజెక్ట్ హైదరాబాద్ సంస్థలో 50 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు, 5 మార్కెటింగ్ మేనేజర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి, ఇంటర్ డిగ్రీ ఎంబీఏ ఆ పై చదివి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-35 లోపు, ఉండాలని, ఏటి పోస్టులకు పురుషులు మాత్రమే అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూలై 17న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8121262441, 9866019365, 8985336947 ఫోన్ నెంబర్ ల నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

## పార్టీలకతీతంగా పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**కొనరావుపేట:14.జూలై(ప్రజా జ్యోతి):** రాజకీయ పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని పేదలకుఆసరాగా సిఎం సహాయ నిధి ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు మండలం లోని ఎగ్లాస్పూర్ గ్రామానికి చెందిన బారాస పార్టీ మాజీ సర్పంచ్ భర్త దండు ఐలయ్యకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషతో కలిసి సిఎం సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పేదలకు సిఎం సహాయ నిధి ఆసరాగా ఉంటుందని దండు ఐలయ్యకు 1లక్ష 75 రూపాయల చెక్కును అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరుకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పసుల పోచయ్య, బోయిని దేవరాజు, సతీష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 17 వరకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు పొడగింపు

**- జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై -14:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి అందించనున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తు గడువు జూలై 17 వరకు పొడగించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని సమస్త యాజమాన్యములలోని ప్రధానోపాధ్యాయులు/ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరమునకు గాను జాతీయ ఉత్తమ



ఉపాధ్యాయ అవార్డు పొందుటకు గాను జూలై 17 లోపు ఆన్ లైన్ '%ప్త్రజూ://అఖ్అశీఆఖ్రీఖుఝతీసర్శీమఖ్ఎష్త్ర-వతీం .వసబఎఖ్అశీఅ.స్త్రశీజ.అఅ% అనే వెబ్ సైట్ లో నమోదు చేసుకోని అట్టి (3) ప్రతిపాదనలను సంబంధిత ధృవపత్రాలతో జిల్లా విద్య శాఖాధికారి కార్యాలయం, పెద్దపల్లిలో సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 14:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన ఆర్. తిరుపతి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ గ్రామ శివారులో ఉన్న చిన్న కుంట చెరువు శిఖం భూమి కొందరు గ్రామస్తులు కబ్జా చేసి వారి పేరు నమోదు చేసుకొని అక్రమంగా అమ్ముకుంటున్నారని, పందిళ్ళ శిఖం భూమి పరిశీలించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కాల్వ శ్రీరాంపూర్ కు రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తండ గ్రామం మాజీ సర్పంచ్ %ద% గ్రామస్తులు తమ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుల జాబితా విడుదల చేయలేదని, గ్రామానికి సంబంధించిన అర్హుల జాబితా విడుదల చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత



అధికారులకు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం కందునూరిపల్లి గ్రామానికి చెందిన జి. సదయ్య తాను దివ్యాంగుడినని తనకు గతంలో అంత్యోదయ బియ్యం కార్డు ఉండేదని 30 కోట్ల బియ్యం వచ్చేదని ప్రస్తుతం రావడం లేదని, తనకు 30 కేజీల అంజి ఉదయ కార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి... నోరు అదుపులో పెట్టుకో

**-ప్రజలను మభ్యపెట్టేందుకు అసత్య ప్రచారం-కాంగ్రెస్ పార్టీ నాయకులు-మహంకాళి,గట్ల**




**గోదావరిఖని , జూలై 14(ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి,గట్ల రమేష్ హెచ్చరించారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టును మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్ళు నింపుతామనడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.ఒక చేతకాని మాజీ మంత్రి మరో చేతకాని మాజీ ఎమ్మెల్యే ఇంటికి వచ్చి కూలేశ్వరం పై అబద్ధపు మాటలు మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నింపితే కూలిపోయే ప్రమాదం ఉందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సంస్థ,ఎల్ అండ్ టి సంస్థలు ప్రకటించాయిని గుర్తు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో రామగుండం ప్రాంతానికి రావాల్సిన 4 వేల మెగావాట్ల పవర్ ప్లాంట్ ను మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పట్టుకుపోతే మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎందుకు అడ్డుకోలేదని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిఆర్ ఎస్ మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యే లు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని ఆరోపించారు.గులాబీ నేతలు ఎన్ని డ్రామాలాడిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని,ఇప్పటికైనా ఆ పార్టీ నేతలు ఆలోచించి ఆరోపణలు చేయాలని హితవు పలికారు.కాళేశ్వరంపై విచారణ జరుగుతుందని,దోషులు ఎంతటి వారైనా శిక్షతప్పదని హెచ్చరించారు.విలేఖరుల ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,నాయకులు కాల్వ లింగస్వామి,ముస్తఫా,మారెల్లి రాజిరెడ్డి,బొమ్మక రాజేష్,కళ్యాణి సింహాచలం,యుగేందర్,నాయిని ఓదెలు,గుండేటి శంకర్ పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన వారిపై కఠిన చర్యలు

**- హుజురాబాద్ టౌన్ సిఐ టి కరుణాకర్**



**జమ్మికుంట, జూలై14( ప్రజాజ్యోతి ):** మత్తు పదార్థాలు అమ్మిన వారిపై, సేవించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హుజురాబాద్ టౌన్ సిఐ టి కరుణాకర్ అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని అనుమానిత ప్రాంతాలు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డాగ్ స్క్వాడ్ తో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. హుజూరాబాద్ పట్టణంలోని కొన్ని ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా గంజాయి, మత్తు పదార్థాలు సేవిస్తున్నారని, అమ్ముతున్నారని అనుమానంతో రద్దీ ఉండే ప్రదేశాలలో కరీంనగర్ స్పెషల్ టీంతో అనుమానిత ప్రదేశాలను, బస్టాండ్, కొన్ని సూపర్ మార్కెట్లను అనుమానిత ప్రాంతాలను తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మానుష ప్రాంతాలలో ఎవరైనా మత్తు పదార్థాలు గంజాయి లాంటి వాటిని సేవిస్తే వారి సమాచారాన్ని పోలీస్ వారికి ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ తనిఖీలలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ రాధాకిషన్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదన్న ఆక్కసుతోనే ప్రణవ్ పై విమర్శలు

**-కౌశిక్ రెడ్డి బిజెపి నాయకులతో టచ్ లో ఉన్నది నిజం కాదా**

**-కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్**




**హుజురాబాద్ రూరల్, జూలై14 ( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదనే అక్కసుతోనే ప్రణవ్ పై బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దిలీప్ విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్ ఆరోపించారు.సోమవారం హుజరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొలుగు దిలీప్ అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ గా, చెల్లెలి కౌన్సిలర్ పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ దందాలు చేసే దిలీప్ కు ప్రణవ్ బాబుని విమర్శించే నైతికస్థాయి లేదని,స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి,సెంటిమెంట్ తో గెలిస్తే,బ్లాక్మెయిల్ నాయకుడికి బ్లాక్మెయిల్ శిష్యులే ఉంటారని మరోసారి రుజువు చేశారని,ఇదే దిలీప్ పార్లమెంటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైతే ఇతని ప్రవర్తన వలన తిరస్కరించారని,జమ్మికుంట అంగడి టెండర్ రూపంలో 30 లక్షల 3వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేస్తే ఓ.ఎస్ నెంబర్ 59/2017 కింద దిలీప్ పై కేసు నమోదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు? ప్రణవ్ ఎవరిని చూసి రాజకీయం నేర్చుకోవాల్సిన అవసరం లేదని,రాజకీయంలో పుట్టిందే వారీ ఇంట్లో అని అది మర్చిపోకూడదని అన్నారు.పాడి కౌశిక్ రెడ్డి అనుచరులు చిల్లర మాటలు,అస్యత ఆరోపణలు,అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు,సీనియర్ నాయకులు సందమల్ల బాబు,బత్తిని రవీందర్ గౌడ్,బండ నవీన్,ముక్క రవితేజ,కె.ఆర్.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట్ అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

**-డిప్యూటీ తశీల్దార్ కి వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు**



**చిగురుమామిడి జూలై 14(ప్రజా జ్యోతి):** చిగురుమామిడి మండలం నవాబుపేట్ గ్రామంలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. మా గ్రామ వాగులోని ఇసుక అక్రమంగా తరలించకుండ జాగ్రత్తలు తీసుకోవాలని .మా గ్రామం కరీంనగర్ జిల్లాలో చివరి గ్రామం అవ్వడం చేత సిద్దిపేట జిల్లాతో సరిహద్దు పంచుకుంటూ ఉంది కావున అక్రమాదారులు ఎవరు పట్టించుకోరు అనే ధీమాతో ఎదెచ్చుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు కాబట్టి అలాంటి వారిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇసుకను తరలించకుండా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఇసుక తరలింపు వలన భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది దాని వలన వ్యవసాయంలో కూడా నీటి కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి పర్యావరణ దృష్ట్యా సానుకూలంగా ఆలోచించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకోవాలని అంతే కాకుండా నవాబుపేట గ్రామ వాగుకి సరిహద్దు లు నిర్ణయించాలని చిగురుమామిడి మండల డిప్యూటీ తహసీల్దార్ స్వరూప రాణి నీ గ్రామ వాసులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు పచ్చిమట్టల అజయ్ కుమార్. టీ. ఆర్ ఏం. ఎస్.ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి. బోయినీ వంశీకృష్ణ. బోయినీ హరీష్. మట్టి ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ సెంటర్ తనిఖీ



**జమ్మికుంట, జూలై14 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్ ను హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఫిజియోథెరపీ సెంటర్ వారు రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. తనిఖీ లో భాగంగా డి ఆర్ ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపీ సెంటర్ లో ఉన్న సౌకర్యాలను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తున్నట్లు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తెలిపారు.

# ఇల్లందకుంట ఎస్సై కి సన్మానం

**దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లందకుంట,జూలై14 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన క్రాంతి కుమార్ ని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి దేవస్థానం యొక్క మెమొంటోను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తమరి దృష్టికి వచ్చినవి పరిష్కరించాలని శాంతి భద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా జరిగే విధంగా అన్ని పార్టీల నాయకులకు తగిన సూచనలు చేయాలని అన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీస్ శాఖకు కాంగ్రెస్ పార్టీ పక్షాన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వర న్యాయం అందించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, తిరుపతిరెడ్డి, కిషన్ రెడ్డి,చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నగేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలో సిసి కెమెరాలు చోరీ



**ఇల్లందకుంట,జూలై14( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 సిసి కెమెరాలు దొంగలించినారని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు చిటికెన వేణు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ... మూడు సీసీ కెమెరాలు కరెంటు పరికరాలు దొంగలించారని వాటి విలువ సుమారు 40వేలు ఉంటుందని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇల్లందకుంట కారోబార్ పై దాడి అమానుషం




**జమ్మికుంట, జూలై14 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కరొబార్ పై దాడి అమానుషమైందని దానిని ఖండిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పంచాయతీ కార్మికులకు భద్రత లేకుండా, బరోస లేకుండా, ప్రజల్లో చులకన భావంతోటి చూస్తున్నారని, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై నానా దుర్భాషలాడి దాడి చేసిన వ్యక్తులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. లేని యెడల యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని దిగుతామని, లేదంటే గ్రామపంచాయతీ విధులను నోటీసు ఇచ్చి బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కొత్తూరు మల్లయ్య, మండల నాయకులు రాచపల్లి మొగిలి, చందగల కుమార్, రాకేష్, దేవేందర్, మల్లేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.